క్లుప్తంగా

రాష్ట్రమంతా వైఎస్సార్ సీపీ విజయం సాధించాలి



తిరుపతిలో స్వామివారిని దర్శించుకున్న ఎంపీ కోటగిరి శ్రీధర్, వెంకట్ తదితరులు

దెందులూరు: రాష్ట్రమంతా సుభిక్షంగా ఉండాలని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి వైఎస్సార్ సీపీ అభ్యర్థులు మరోసారి విజయం సాధించాలని కోరుకున్నానని ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్ తెలిపారు. బుధవారం తిరుపతిలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం ఖాయమని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా రెండోసారి పదవి చేపట్టడం తథ్యమన్నారు. ఆయన వెంట కార్యదర్శి నీలాద్రి, వెంకట్, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, కామవరపుకోట మండలాల నాయకులు తదితరులున్నారు.

ఎరువులు, పురుగు మందుల దుకాణంలో తనిఖీ



దెందులూరులో ఎరువులు, పురుగుమందుల షాపులో తనిఖీ చేస్తున్న ఏడీఏ జీ.వెంకటమణి

దెందులూరు: దెందులూరులోని ఫెర్టిలైజర్స్ దుకాణంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జీ.వెంకటమణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్, రిజిష్టర్లు పరిశీలించారు. కొనుగోలు, రశీదులు, రవాణా, ఇతర విషయాలు అడిగి తెలుసుకున్నారు. అసిస్టెంట్ డైరెక్టర్ వెంట దెందులూరు మండల వ్యవసాయ శాఖాధికారి గద్దె రమేష్ ఉన్నారు.

సమస్యలపై వినతుల స్వీకరణ



ఎమ్మెల్యే కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి

దెందులూరు: ప్రాధాన్యతా క్రమంలో స్పందన, ఎమ్మెల్యే కార్యాలయ వినతులపై అన్ని శాఖల అధికారులు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. బుధవారం ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలో నాలుగు మండలాల నుంచి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్ని శాఖల అధికారులు స్పందన, ఎమ్మెల్యే కార్యాలయ వినతులపై కోర్టులు, ఇతర ఆటంకాలు లేని అన్నింటినీ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

జాతీయ స్థాయి పోటీలకు గుండుగొలను విద్యార్థి



జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గంటా అజయ్‌ను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీలు

భీమడోలు: అండర్ 14 సాఫ్ట్‌బాల్ బాలుర విభాగంలో గుండుగొలను జెడ్పీ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి గంటా అజయ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. గుంటూరులో ఈనెల 18వ తేదీ నుంచి 22వ తేదీ వరకు నిర్వహించిన సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీల్లో గంటా అజయ్ అత్యుత్తమ ప్రతిభను కనుబర్చడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసారు. ఫిబ్రవరి మొదటి వారంలో చత్తీస్‌ఘడ్‌లో నిర్వహించనున్న పోటీల్లో అజయ్ పాల్గొంటారని హెచ్‌ఎం గారపాటి కనకదుర్గా సునీత పేర్కొన్నారు. గుండుగొలను ఎంఎస్‌ఆర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థి అజయ్‌ను, శిక్షణనిచ్చిన పీడీవో వి.వెంకటేశ్వరరావు, కృష్ణారావును, గ్రామ పెద్దలు అభినందించారు.

ఆక్రమణ భూమి స్వాధీనం

ఏలూరు రూరల్: ఆక్రమణ భూమి జిల్లా దేవాదాయ శాఖ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా దేవదాయశాఖ అధికారి సీహెచ్ రంగారావు తెలిపిన వివరాల ప్రకారం.. దెందులూరులోని సీతారామ స్వామి దేవస్థానానికి చెందిన 4.82 ఎకరాల భూమి ఏలూరు రూరల్ మండలం మల్కాపురం పరిధిలో ఉంది. ఈ భూమి తనదంటూ ఆక్రమించిన వ్యక్తి 2005లో జిల్లా కోర్టులో పిటీషన్ వేశారు. దీనిపై దేవదాయ శాఖ అధికారులు కౌంటర్ వేయగా, కోర్టునుంచి భూమి దేవదాయశాఖకు చెందినదని తీర్పు వచ్చింది. దీంతో ఆక్రమణదారుడు 2008లో హైకోర్టును ఆశ్రయించాడు. దీనిపై హైకోర్టు ఆక్రమణదారుడు పిటీషన్‌ను బుధవారం కొట్టి వేసింది. దీంతో అధికారులు భూమి స్వాధీనం చేసుకున్నారు.

‘సిద్ధం’ మహాసభకు చురుగ్గా సన్నాహాలు

- తరలి వెళ్లనున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు
- వాహనాలు, ఆహారం పంపిణీకి ఏర్పాట్లు
- ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో సమాయత్తం



సీఎం జగన్ సభ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు (ఫైల్)

ఉంగుటూరు: దెందులూరులో ఈనెల 3వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహించనున్న ఎన్నికల సీఎం జగన్ పూరించే శంఖారావం సభకు (సిద్ధం) ఉంగుటూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున 15 వేల మందికి పైగా వైఎస్సార్ సీపీ శ్రేణులు తరలి వెళ్లేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు వారం రోజుల నుంచి నిర్విరామంగా సమావేశాలు నిర్వహించి పార్టీశ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు, గణపవరం మండల స్థాయిలో కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు నిర్వహించి వారికి దిశ, దశ నిర్దేశించారు. కావాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఉంగుటూరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివెళ్లాలని సూచించారు. ఉంగుటూరు మండలానికి 40 బస్సులు, మిగిలిన మండలాలకు 30 బస్సులు తక్కువ కాకుండా కేటాయించారు. నియోజకవర్గం నుంచి 120 బస్సుల్లో వెళ్లాలని నిర్దేశించారు. ఈసారి సభలకు మహిళలు ఎక్కువ వచ్చే అవకాశముందని తగిన ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే వాసుబాబు సూచించారు. బస్సులతో పాటు 100 కార్లు, వేలాదిగా ద్విచక్ర వాహనాల్లో తరలి వెళ్లాలని నిర్ణయించారు. ఎమ్మెల్యే నియోజకవర్గం వ్యాప్తంగా పర్యవేక్షిస్తుండగా, మండల స్థాయిలో నాయకులు, వైఎస్సార్ సీపీ పార్టీ అధ్యక్షులు మరడ మంగారావు, (ఉంగుటూరు), సంకు సత్యకుమార్ (నిడమర్రు), దండు రాము (గణపవరం), రాయపాటి శ్రీనివాస్ (భీమడోలు) ఆయా మండలాల్లోని నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయా గ్రామాల్లో పర్యటించి పార్టీ శ్రేణులను, అభిమానులను ఉత్తేజ పరుస్తున్నారు. ఉంగుటూరు నియోజకవర్గానికి సమీపంలో సీఎం సభ జరుగుతున్నందున పెద్ద సంఖ్యలో శ్రేణులు వెళ్లాలని కోరారు. సీఎం సభకు వెళ్లే వారికి ఆహారం, మంచి నీటి సదుపాయాలను స్వయంగా ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పర్యవేక్షణలో ఏర్పాటు చేస్తున్నారు. నిడమర్రు, గణపవరం మండలాల నుంచి వాహనాల్లో వెళ్లే పార్టీ శ్రేణులకు నారాయణపురంలో ఆహారం, మంచినీరు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉంగుటూరు మండలం వాహనాలకు కైకరం నుంచి, భీమడోలు మండలం నుంచి వాహనాల్లో వెళ్లే వారికి గుండుగొలను వద్ద ఆహారం పొట్లాలు, మంచి నీరు అందజేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం సభకు వెళ్లేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ఉత్సాహం చూపిస్తున్నారు.



దెందులూరు: హెలీప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ

హెలీప్యాడ్ స్థల పరిశీలన

దెందులూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఈ నెల 3న పర్యటించే సహారా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేస్తున్న హెలీప్యాడ్‌ను బుధవారం డిప్యూటీ కలెక్టర్ భానుశ్రీ పరిశీలించారు. హెలీప్యాడ్ విస్తీర్ణం, హెలీప్యాడ్ చుట్టూ పరిసరాలు ఏర్పాట్లపై దెందులూరు తహసీల్దార్ ఎన్వీ నాంచారయ్య, ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడారు. పలు సూచనలు చేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంవీఐ కేవీఎస్ ప్రసాద్

ఏలూరు టౌన్: ప్రధాన రహదారి కూడళ్లలో రోడ్డు దాటే సమయంలో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తూ వెళ్లాలని, రోడ్డు నిబంధనలు పాటించకపోతే ప్రమాదాల బారిన పడతారని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కేవీఎస్ ప్రసాద్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం వట్లూరు సిద్ధార్థ విద్యాలయ పాఠశాలలో విద్యార్థులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రహదారి భద్రతా నియామాలు, ట్రాఫిక్ సిగ్నల్స్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ పోలీస్, రవాణాధికారులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాద్, అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ అజ్మీరా బద్దు, జి.స్వామి, రోడ్డు భద్రత వైద్యురాలు జి.మౌనిక, ప్రిన్సిపాల్ పీఎస్ఎన్ కుమారి, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

మూగజీవాల సంరక్షణకు ప్రభుత్వం కృషి



భీమడోలులో సాయి రమేష్‌ను సత్కరిస్తున్న వైద్యులు, సిబ్బంది

భీమడోలు: మూగ జీవాల సంరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తోందని భీమడోలు పశుసంవర్థక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ ఇక్కుర్తి సాయి రమేష్ అన్నారు. భీమడోలు పశుసంవర్థక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని భీమడోలు, ద్వారకాతిరుమల, ఉంగుటూరు, నిడమర్రు మండలాల్లోని 11 పశువైద్యశాలలు, 4 గ్రామీణ వైద్యశాలలకు ప్రభుత్వం నుంచి సరఫరా అయిన మందులను సంబంధిత సిబ్బందికి రెండు రోజుల పాటు ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా భీమడోలు ఏడీ ఆసుపత్రి వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఏడీ అవార్డును అందుకున్న ఇక్కుర్తి సాయి రమేష్‌ను దుశ్శాలువాతో పశువైద్యులు, సిబ్బంది, పశు సంవర్థక సహాయకులు ఆయనను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.హరికృష్ణ మాట్లాడుతూ సేవా భావంతో పని చేసే సాయి రమేష్‌కు జిల్లాస్థాయి అవార్డు దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. సాయి రమేష్ మాట్లాడుతూ అవార్డులను బాధ్యతను మరింత పెంచుతాయన్నారు. పశు సంవర్థక శాఖ సహాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్‌ఎం లలితకుమారికి సత్కారం



సీతంపేట ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం లావు లలిత కుమారిని సత్కరించిన దృశ్యం



పోతునూరు హెచ్‌ఎం మధుసూదనరావును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

దెందులూరు: అంకితభావం ఏ రంగంలోనైనా గుర్తింపు తెస్తుందని పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు బుధవారం సీతంపేట పాఠశాలలో ఉద్యోగ విరమణ చేసిన ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం లావు లలితకుమారి దంపతులను పలువురు ఉపాధ్యాయ సంఘ నేతలు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం లలిత మాట్లాడుతూ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. పోతునూరు హెచ్‌ఎం వీ.మధుసూదనరావును ఉద్యోగ విరమణ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు సన్మానించారు.

కుల గణన త్వరితగతిన పూర్తి చేయండి



వట్లూరులో కుల గణన సర్వేను పరిశీలిస్తున్న డీపీవో తూతిక శ్రీనివాస విశ్వనాథ్

పెదపాడు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. పెదపాడు మండలంలోని వట్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం పరిధిలో కులగణన సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. కులగణన యాప్ పనిచేస్తున్న విధానాన్ని పరిశీలించారు. ప్రజల ఇంటికి వెళ్లి కులగణన చేసే విధానాన్ని వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపాడు మండలంలో 98శాతం కుల గణన నమోదు పూర్తి చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు కుల గణన క్షేత్ర స్థాయి పర్యటన చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు ఆర్ఏఎస్ఆర్ చంద్రమూర్తి, దామరాజు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి మేకా శ్రీనివాస్ పాల్గొన్నారు. తొలుత గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లేరును రక్షించుకుందాం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కృష్ణారావు, కొల్లేరు నాయకులు

ఏలూరు టౌన్: ఏలూరు జిల్లాలో లక్షకుపైగా ఎకరాల్లో ఉన్న సహజసిద్ధం మంచినీటి సరస్సు కొల్లేరును కాపాడుకుందామని పాండిచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు అన్నారు. కొల్లేరు పరిరక్షణ నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో కొల్లేరు బతుకు చిత్రంపై అరుణోదయ, విమలక్క గానం చేసిన సీడీని బుధవారం ఏలూరు వైఎంహెచ్ఏ హాలులో కొల్లేరు సాహితీవేత్త చింతపల్లి వెంకటనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొల్లేటి వాసుల జీవనం, చేపల వేటగానే కొనసాగుతుందన్నారు. సంస్కృతిని గుర్తించి మెరుగైన విద్య అందించాలని కోరారు. ఉప్పుటేరు వద్ద వాటర్ రెగ్యులేటర్ నిర్మించాలని కోరారు. ఐదడుగులలోతు నీరు ఉండేలా, వలసల నివారణకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. కొల్లేరు ప్రజలు ఐక్యంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు నాయకులు ఉన్నారు.

ఎన్ఎంఎంఎస్‌కు విద్యార్థినుల ఎంపిక



కె.అఖిలేశ్వరి



జెస్సీ ప్రవీణ

ఏలూరు టౌన్: జాతీయ ప్రతిభా అన్వేషణ ఉపకార వేతనానికి జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇద్దరు ఎంపికయ్యారు. ఏలూరు సత్రంపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినులు కుందురు అఖిలేశ్వరి, ఆకుమళ్ల జెస్సీ ప్రవీణ అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయులు కాట్రు వెంకటేశ్వరరావు తెలిపారు. 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించి గత డిసెంబర్ 3న జాతీయ స్థాయిలో 8వ తరగతి విద్యార్థులకు ఈ పరీక్షను నిర్వహించారని చెప్పారు. విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ప్రాథమిక ఎంపిక జాబితాను విడుదల చేశారని తెలిపారు. ఈ విద్యార్థినులు 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఏడాదికి రూ.12 వేలు ఉపకార వేతనం అందుతుందన్నారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

మల్లేశ్వరికి ఆత్మీయ సత్కారం

ఏలూరు(మెట్రో): జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆఫీసు సబార్డినేట్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన మేడిది మల్లేశ్వరిని డీపీఆర్‌ఓ ఆర్‌వీఎస్ రామచంద్రరావు, సహచర ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. బుధవారం స్థానిక డీపీఆర్‌ఓ కార్యాలయంలో పదవీ మల్లేశ్వరికి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘ఆడుదాం ఆంధ్ర’ క్రీడా పోటీలు

- సత్తా చాటిన భీమడోలు క్రీడాకారులు
- విజేతలకు బహుమతుల ప్రదానం



బ్యాడ్మింటన్ పోటీల్లో విజేత జట్టును అభినందిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు: ఉంగుటూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన ఆడుదాం–ఆంధ్ర పోటీల్లో భీమడోలు మండలం క్రీడాకారులు తమ సత్తా చాటారు. వాలీబాల్ పోటీల్లో అంబర్‌పేట పురుషుల టీము నియోజకవర్గస్థాయిలో ప్రథమంగా నిలిచింది. కబడ్డీ పురుషుల జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఖోఖో మహిళల విభాగం తృతీయ స్థానాన్ని సాధించింది. బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో భీమడోలు జట్టు ద్వితీయ స్థానాన్ని, మహిళల విభాగంలో ద్వితీయ స్థానాన్ని, మహిళల క్రికెట్ పోటీల్లో భీమడోలు తృతీయ స్థానాన్ని సాధించింది. నియోజకవర్గ స్థాయిలో ప్రథమస్థానం పొందిన జట్టుకు రూ.20 వేలు, ద్వితీయ స్థానం పొందిన జట్టుకు రూ.10 వేలు, తృతీయస్థానం పొందిన జట్టుకు రూ.5 వేల చొప్పున నగదు ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తోందని ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి బుధవారం తెలిపారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను అభినందనలు వెల్లువెత్తాయి. నారాయణపురంలో మంగళవారం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవంలో ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు వారిని అభినందించి, కప్, మెడల్స్ అందించారు.

ఎమ్మెల్యే వాసుబాబు పరామర్శ

ఉంగుటూరు: మండలంలో ఇటీవల మరణించిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, సానుభూతి పరుల కుటుంబాలను ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు బుధవారం పరామర్శించారు. తల్లాపురంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త వాలిసాయి భాస్కరరావు ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను వాసుబాబు పరామర్శించారు. ఉంగుటూరులో భూడి నారాయణరావు, సారిక నాగమణి, మర్రివరపు వెంకన్న, కంభంపాటి సత్యవతి కుటుంబ సభ్యులను వాసుబాబు పరామర్శించారు. యర్రమళ్ల, నీలాద్రిపురం, నారాయణపురం, చేబ్రోలు, గోపాలపురంలో పలువురు పార్టీ కార్యకర్తలు మరణించడంతో వారి కుటుంబ సభ్యులను వాసుబాబు పరామర్శించారు. మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మరడ మంగరావు, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, నాయకుడు కొరిపల్లి శ్రీను, మండల పార్టీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, సొసైటీ అధ్యక్షుడు పాపారావు, తల్లాపురం మాజీ సర్పంచి పైడి ముక్కల రామకృష్ణ, నాయకులు అడపా శ్రీను, ఎంపీటీసీ ఛాంబర్ మండల అధ్యక్షుడు బండారు నాగరాజు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు వాసుబాబు వెంట ఉన్నారు.

జాగృతికి ఆరు జాతీయ రికార్డులు



జాగృతి రికార్డులు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నమోదు చేసినట్టు ప్రకటిస్తున్న శ్రీనివాస్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): నగరానికి చెందిన చిన్నారి నారాయణం జాగృతి ఒకే రోజు ఆరు జాతీయ రికార్డులను సృష్టించింది. 5వ తరగతి చదువుతున్న జాగృతి పదేళ్ల వయసులోనే ఇప్పటి వరకు 60 రికార్డులను తన పేరిట లిఖించుకుంది. బుధవారం స్థానిక బీడీ కాలనీలోని సెయింట్ ఆంథోని స్కూల్‌లో ఏలూరు విజన్ లయన్స్ క్లబ్, పెదవేగికి చెందిన ఎస్ఎంసీ స్కూల్, సెయింట్ ఆంథోని స్కూల్‌లో నిర్వహించిన జాతీయ బాలికాదినోత్సవ కార్యక్రమంలో జాగృతి ఈ ఘనత సాధించింది. 15 నిమిషాల వ్యవధిలో 75 నినాదాలు, తెలుగు పర్యాయపదాల ధారణ, హిందీ పర్యాయపదాల ధారణ, ఆంగ్ల పదాలకు విశేషణ పదధారణ, హిందీలో లింగబేధ వాక్యాలు, తెలుగు సాహితీ మూర్తుల ముఖ్య చిత్రాలను గుర్తించే అంశాల్లో చిన్నారి విశేషంగా ఆకట్టుకుంది. ఈ మేరకు తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ చీఫ్ కోఆర్డినేటర్ సిరిమువ్వ శ్రీనివాస్ సమక్షంలో చిన్నారి చేసిన ప్రదర్శనను తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ రికార్డుల్లో నమోదు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు, సెయింట్ మేరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డోమినిక్ చుక్కా, సెయింట్ ఆంథోని స్కూల్ చైర్మన్ అవినాష్ రాజు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సీహెచ్ సూర్యచక్రవేణి, ఏలూరు ఎంఈఓ–2 రూపావతు రంగయ్య, బీవీ రమణమూర్తి, కె.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీతో భరోసా



ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ విజయనిర్మల

ఏలూరు టౌన్: దివంగత మహానేత డాక్టర్ వైఎస్సార్ దేశంలో ఎక్కడలేని విధంగా నాడు ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసి రాష్ట్రంలోని లక్షలాది మంది పేదలకు ఆరోగ్య భరోసా కల్పించారని, నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో మరింత లబ్ధి చేకూర్చేలా ఆరోగ్యశ్రీ పథకాన్ని రూ.25 లక్షలకు పెంచారని కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల అన్నారు. ఏలూరు వన్‌టౌన్‌లోని 16వ డివిజన్‌లో బుధవారం ఇంటింటికీ వెళ్లి సచివాలయ సిబ్బందితో కలిసి ప్రజలకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మంది పేదలకు రూపాయి ఖర్చు లేకుండా లక్షల రూపాయల విలువ చేసే శస్త్ర చికిత్సలు, ఉచితంగా చేస్తున్నట్టు చెప్పారు. ఆరోగ్యశ్రీ పరిధిని పెంచడం ద్వారా పేద, మధ్య తరగతి వర్గాలకు మరింత మేలు చేకూరుతుందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే ఆళ్ల నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని, మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి రావాలని ఆకాంక్షించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

దెందులూరు: గ్రామగ్రామాన ప్రభుత్వం ఆదేశాలతో అధికారులు, సచివాలయ ఉద్యోగులు నూతన ఆరోగ్యశ్రీ కార్డులను కుటుంబాలకు పంపిణీ చేస్తున్నారు. కొన్నింటిలో కుటుంబ సభ్యుల పేర్లు లేకపోవడంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల ప్రకారం గత రేషన్‌కార్డులో ఉన్న సమాచారం సాఫ్ట్‌వేర్ ద్వారా ఆరోగ్యశ్రీ యాప్‌లోకి అప్‌లోడ్ చేశారు. అప్‌లోడ్ చేసేటప్పుడు కంప్యూటర్ ఆపరేటర్ల తప్పిదమో, ప్రింటింగ్‌లో తప్పిదమో గాని ప్రతి ఇంట రెండు పేర్లు లేకుండా ముద్రించి కార్డులు వచ్చాయి. ఈ కార్డులను పంపిణీ చేస్తుంటే ప్రతి గ్రామంలో కుటుంబ సభ్యులు ఆవేదన, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఆరోగ్యశ్రీ కార్డుల్లో పాత విధానంలో కుటుంబ సభ్యులందరి పేర్లు ముద్రించేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మాధవికి చెక్కు అందజేస్తున్న జేసీ లావణ్యవేణి

ఏలూరు(మెట్రో): వైద్యం, విద్య నిమిత్తం విద్యార్థినికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నుంచి రూ.10 లక్షల చెక్కు అందింది. దెందులూరు మండలం చల్లచింతలపూడికి చెందిన ముమ్మడి వెంకట సత్యనారాయణ కుమార్తె ముమ్మడి మాధవి ఆరోగ్య పరిస్థితుల గురించి, విద్యావసరాల గురించి సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన సీఎం జగన్ మాధవికి రూ.10 వేలు మంజూరు చేశారు. ఈ మొత్తాన్ని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు బుధవారం జాయింట్ కలక్టర్ బి.లావణ్యవేణి తన చాంబర్‌లో బుధవారం అందజేశారు.

మొక్కజొన్న పంట పరిశీలన



పునుకొల్లులో ఆరు తడి పంటలను పరిశీలిస్తున్న మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్

పెదపాడు: మొక్కజొన్న పంట వేసేటప్పుడు నీటి పరీక్ష తప్పని సరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వానపల్లి ప్రదీప్‌కుమార్ తెలిపారు. పెదపాడు మండలంలోని పునుకొల్లులో మొక్కజొన్న, అపరాల పంటలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు కనిపిస్తోందని, దీని నివారణకు హిమమెక్టిన్‌కు బెంజియేట్ 5శాతం కలిపి పిచికారీ చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న పంటలో ఒక ఎకరానికి 45 కేజీల యూరియా, 25 కేజీల అమ్మోనియా వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకుడు అజయ్ రైతులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికుల భద్రతే లక్ష్యం

ఏలూరు టౌన్: రైల్వే ప్రయాణీకుల భద్రత, ప్రయాణంలో జరిగే ప్రమాదాల నివారణపై విద్యార్థులో అవగాహన కల్పించేందుకు ఏలూరు రైల్వే ఏఎస్ఐ పి.సైమన్ ఏలూరు పవర్‌పేటలోని శ్రీ వాణి పబ్లిక్ స్కూల్లో బుధవారం అవగాహన కల్పించారు. విజయవాడ రైల్వే ఎస్పీ రాహుల్‌దేవ్‌సింగ్ ఆదేశాల మేరకు ఏలూరు నగరంలో పలు ప్రాంతాల్లో రైల్వే పోలీస్ అధికారులు ప్రజలకు, ఆటోవాలాలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రైలులో నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

దెందులూరు, ఉంగుటూరు

9912220559

90102 23729

63097 62918

Office mail : tpgadvt@gmail.com